NARAYANA GROUP OF SCHOOLS 45+ YEARS OF EXCELLENCE

## ANDHRA PRADESH

**TIME : 3 HR 15 MIN** **SCHEM OF EVALUATION** **MARKS : 70**

**సాధారణ సూచనలు:**

1) ఎగ్జామినర్స్ తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2) కర్రెక్ట్ ఆన్సర్‌ను (✓) తోను, కానిచో (×)తోను చూపవలెను.
3) విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4) సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్ఠంగా సగం కంటే ఎక్కువ మార్కులునివ్వాలి.
5) 1/4, 3/4 వంటి మార్కులనీయరాదు.
6) విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, లఘురూప,వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్ఠంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జన్‌లో ‘o’ ఉన్న లేదా (Zero) అని వ్రాయవలెను.
9) అధికముగా పరీక్ష వ్రాసిన (Extra)సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వాటిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి ‘అధికము’ (Extra) అని వ్రాయవలెను.
10) అసంగతము, అప్రస్తుతము,అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11) పేజీ వారీ, మార్కులను కుండలీకరణ (Round)చేయవలెను.మార్కులు లేనిచో (Nil) అని వ్రాయవలెను.
12) పేజీ వారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13) ఉత్తీర్ణత (pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.
14) క్రింది సమాధానములలోని పదజాలమే కాక భావమునకు తగిన పదజాలమును కూడా ఉపయోగించవచ్చును.



https://www.schools360.in/

**I. భాషాంశాలు: (పదజాలం, వ్యాకరణాంశాలు) (12 మార్కులు)**

**1. అతిలఘు ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధంగా ఒకపదంలో జవాబులు:- 8 × 1 = 8**

అ) నెమలి ఆ) హస్తి ఇ) జాబు, లేఖ

ఈ) ఉపాధ్యాయుడు, బృహస్పతి, తండ్రి ఉ) ఎద

ఊ) పుణ్యాత్ములు – సవర్ణదీర్ఘ సంధి

ఋ) సంభావనా పూర్వపద కర్మధారయం సమాసం ౠ) స్వార్థకం

**2. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన సమాధానమును సూచించే పదం :- 2 × 1 = 2**

అ) **C)** రూపకాలంకారం ఆ) B) 'భ' గణము

**3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన సొంతవాక్యాలు :- 2 × 1 = 2**

అ) చేజారిపోవు :

ఆ) కళ్ళు కాయలుకాచునట్లు: } అర్థవంతమైన సొంతవాక్యాలు రాయాలి. :

**II. అవగాహన– ప్రతిస్పందన (20 మార్కులు)**

**4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం 1 × 5 = 5**

నీతిం దాన......................మీఁదటన్

**కవిపరిచయం :** ఈ పద్యము "శ్రీకృష్ణదేవరాయలు" వారు రచించిన "ఆముక్తమాల్యద" అనే గ్రంథమునుండి గ్రహించబడిన "రాజధర్మం" అనే పాఠ్యభాగములోనిది.

**సందర్భం :** గుణహీనుడైన వ్యక్తిని మంత్రిగా నియమించడం వల్ల రాజుకు ఇబ్బందులు కల్గుతాయని తెలుపు సందర్భంలోనిది.

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| నీతిన్ | = | రాజనీతిని |
| తాన్ | = | తాను |
| తలంచి | = | ఆలోచించి |
| పని చేయన్ | = | రాజ్యపాలన పనులు చేసుకోవచ్చు |
| కానీ కాకపోనీ | = | ఆ పనులు అయినా కాకపోయినా |
| బలవ్రాత | = | సేవాసమూహం చేతను |
| అర్థ | = | ధనం చేతను |
| ఆధ్యతన్ | = | స్వతంత్రుడై ఉండుట చేత ఇబ్బంది లేదు |
| నెమ్మిన్ + ఉండక | = | అలా ఉండకుండా |
| గుణాతీతున్ | = | గుణహీనుని |
| ఒరున్ | = | మరొక పురుషుని |
| మంత్రి + అంచున్ | = | మంత్రిని చేసి |
| ప్రోవన్ | = | పదవిని ఇవ్వగా |



https://www.schools360.in/

| | | |
|---|---|---|
| గుమ్మడికాయ + అంత+అగు | = | భరించలేనంత / మోయలేనంత |
| ముత్తెంబు + ఐ | = | ముత్యము వలె |
| మనంబు + ఏర్పన్ | = | మనోవ్యథ చెందగా |
| అట్లే | = | అదే విధంగా |
| మీదటన్ | = | అంతకుమించి రాజు |
| తాన్ | = | తానే |
| ఆతని చేతిలో | = | ఆ గుణహీనుడైన మంత్రి చేతిలో |
| బ్రతుకువాడే | = | లోబడి బ్రతికేవాడే |
| ఔన్ + చుమీ | = | ఔతాడు సుమా! |

**(లేదా)**

అనుపమ.............................. చరింపవచ్చునే.

**కవిపరిచయం :** ఈ పద్యము మహాకవి ఎఱ్ఱన రచించిన ప్రత్యక్షదైవాలు అనే పాఠ్యభాగము నుండి గ్రహించబడింది.

**సందర్భం** : ధర్మవ్యాధుని మాటలను విని కౌశికుడు పలుకుచున్న సందర్భంలోనిది.

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| బుధ వత్సల! | = | పండితులచే ఆదరింపబడే వాడా ! |
| విను | = | వినుము |
| ధాత్రిలో | = | ఈ భూమి పై |
| ధర్మపథంబు | = | ధర్మమార్గం |
| అనుపమము | = | సాటిలేనిది |
| ఎట్టి వారలకు | = | ఎవ్వరికైనా |
| అందదు | = | దొరకదు. |
| పదివేవురందు | = | పదివేలమందిలో |
| ఒకడు | = | ఒక్కడు |
| విశ్రుత | = | బాగా తెలిసిన |
| ధర్మ పరాయణుండు | = | ధర్మాన్ని అనుసరించేవాడు |
| కల్గునో | = | కలుగుతాడో |
| కలుగండొ | = | కలుగడో |
| సందియము | = | సందేహమే |
| కోరి | = | ప్రయత్నించి |
| సనాతన ధర్మము | = | ప్రాచీనధర్మాన్ని |
| ఊంది | = | గ్రహించి |
| ఎవ్వనికిని | = | ఎవరికైనా |


https://www.schools360.in/

నీకున్ + పోలె = నీలాగా
ఇట్లు = ఈ విధంగా
చరింప వచ్చునే = ప్రవర్తించడం సాధ్యమా!

**5. అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో సమాధానాలు – 5 × 1 = 5**

అ) అన్నము ఆ కొన్నప్పుడే (ఆకలిగా ఉన్నపుడే) రుచిగా ఉంటుంది.
ఆ) తా కొంచక నిచ్చువాడె నిజమైన దాత.
ఇ) తేకువగలవాడె వంశానికి వన్నె తెస్తాడు.
ఈ) సోకూర్చువాడిని నిజమైన మనిషి అని అంటారు.
ఉ) ఈ పద్యానికి మకుటం సుమతీ !

**6. అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో సమాధానాలు 5 × 1 = 5**

అ) భారతదేశంలో సంస్కృత భాషకు సమున్నతమైన స్థానం ఉంది.
ఆ) మనకు ఆదికావ్యం రామాయణం.
ఇ) పోతన మహాభాగవతాన్ని అనువదించాడు.
ఈ) సంస్కృత భాషలో వేదాలు, పురాణాలు, కావ్యాలు ఉన్నాయి.
ఉ) మహాభారతం పంచమ వేదముగా ప్రశస్తి పొందింది.

**7. రామాయణం కథానుగుణంగా కాండల పేర్లు 5 × 1 = 5**

అ) సుందరకాండ ఆ) అరణ్యకాండ ఇ) కిష్కింధకాండ
ఈ) బాలకాండ ఉ) అయోధ్యాకాండ

**III. వ్యక్తీకరణ సృజనాత్మకత(38 మార్కులు)**

**అ) నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు 9 × 2 = 18**

**8. ఎఱ్ఱన గారి కవిపరిచయం రాయండి.**

**<u>సూచన: విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.</u>**

జ. ప్రత్యక్షదైవాలు పాఠ్యభాగ రచయిత ఎఱ్ఱన.

| | | |
|---|---|---|
| పాఠం | : | ప్రత్యక్షదైవాలు |
| కవి | : | ఎఱ్ఱన |
| కాలం | : | 14 వ శతాబ్దం |
| రచనలు | : | రామాయణం, హరివంశం |
| బిరుదులు | : | శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు. |
| రచనాశైలి | : | సూక్తివైచిత్రి. |
| విశేషాలు | : | కవిత్రయంలో ఎఱ్ఱన మూడవ వాడు. వీరి తల్లిదండ్రులు పోతమ్మ, సూరనలు. ప్రోలయవేమారెడ్డి ఆస్థానకవి. |


https://www.schools360.in/

**9. 'ఖండకావ్యం' అనే ప్రక్రియను వివరించండి.**

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. పాఠం : జలియన్‌వాలా బాగ్

ఇతివృత్తం : దేశభక్తి

- మహాకావ్యాల నుండి రసాత్మకఘట్టాలను లేదా ఒకే కథా వస్తువు కలిగిన స్వతంత్రఘట్టాన్ని తీసుకుని రాసింది 'ఖండకావ్యం'.
- చారిత్రక ఘట్టాలను, స్వీయ అనుభవాలను సన్నివేశాలను విడిగా గ్రహించి రాసిన కావ్యం కూడా ఖండకావ్యం అవుతుంది.
- ఇందులో ఆత్మాశ్రయ రీతి ఉంటుంది.
- వస్తువులోనూ, భావంలోను, శైలిలోను నవ్యత ఉంటుంది.

**10. 'వాసిరెడ్డి సీతాదేవి'ని గురించి కవిపరిచయం రాయండి.**

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

పాఠం : ఉపన్యాస కళ

రచయిత్రి : వాసిరెడ్డి సీతాదేవి

కాలం : 20వ శతాబ్దం

రచనలు : 39 నవలలు, 100 కి పైగా కథలు రాశారు.
ఈమె రాసిన మట్టి మనిషి 14 భాషలలోకి అనువాదం చేశారు.

బిరుదు : ఆంధ్ర పెర్ల్‌బక్

విశేషాలు : గుంటూరు జిల్లా చేబ్రోలులో జన్మించారు.

- నాగపూర్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ చేశారు.
- ఈమె నవలలు దూరదర్శన్ లో సీరియల్ గా, సినిమాలుగా వచ్చాయి.
- జవహర్ బాలభవన్ డైరక్టర్గా పనిచేశారు.
- ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం ఐదుసార్లు అందుకున్నారు.

ప్రస్తుత పాఠ్యభాగం సీతాదేవి గారి సాహిత్య, సామాజిక వ్యాస సంపుటి నుండి గ్రహించబడింది.

**11. వ్యాసం – అనే ప్రక్రియను వివరించండి.**

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. పాఠం : ఉపన్యాస కళ

ఇతివృత్తం : జీవన నైపుణ్యం

- ఏదైనా ఒక విషయాన్ని తీసుకొని దాని పూర్వాపరాలను చర్చిస్తూ, విశ్లేషణాత్మకంగా విస్తరించి రాయడమే వ్యాసం, దీనిలో ఉపోద్ఘాతం, విషయ విస్తరణ, ముగింపు వంటివి ప్రధానాంగాలుగా ఉంటాయి.
- వ్యాసంలోని విషయాన్ని బట్టి చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక, శాస్త్ర, వైజ్ఞానిక, సాహిత్య, తాత్విక, ఆధ్యాత్మిక మొదలైన విభాగాలుగా విభజించవచ్చు.



https://www.schools360.in/

### 12. మనిషి ఎప్పుడు ఉన్నతుడవుతాడు ?

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. ఇతరుల ధనాన్ని ఆశించకూడదు, సులభ ధనం కోసం వెంపర్లాడకూడదు.

- దోపిడి ద్వారా సంపాదించకూడదు, నిందల పాలు కాకూడదు.
- స్వార్థం ఉండకూడదు.
- జాతి, మత, కులాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదు.
- సుఖమయ జీవితాలలో చిచ్చు పెట్టే ఆలోచనలు ఉండకూడదు.
- మనుషులను ఎక్కువ, తక్కువ భేదాలతో చూడకూడదు.
- మన చేష్టల ద్వారా ఇతరులకు దుఃఖం కలిగించకూడదు.
- ఏం చదువుకున్నా, ఏ పనిచేసినా అందులో నీతిని గ్రహించి బతకాలి.

ఇలాంటి లక్షణాలతో ఉన్న మనిషి ఉన్నతుడవుతాడు.

### 13. సభాకంపం అంటే ఏమిటి ? దానిని ఎలా పోగొట్టుకోవాలి ?

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. వేదిక మీద కొత్తగా ప్రసంగించవలసి వచ్చినపుడు అతడు వణుకుతూ, తడబడుతూ మాట్లాడటాన్ని సభాకంపం అంటారు. సభాకంపం వల్ల ఎంతటి ప్రతిభ ఉన్నా వ్యక్తి రాణించలేడు. అందువల్ల వక్తలు ప్రయత్నపూర్వకంగా దీనిని తొలగించుకోవాలి. ఇది పోవాలంటే ముందు ప్రసంగించవలసిన అంశాలను సిద్ధం చేసుకొని, ఒకటి, రెండు సార్లు 'వల్లె' వేసుకోవాలి.

* ఉపన్యాసం చెప్పేవాడు ఆత్మవిశ్వాసంతో ఉండాలి.
* ఆచితూచి మాట్లాడాలి. స్పష్టంగా మాట్లాడాలి.
* సభలో అనవసర విషయాలను ప్రస్తావించకూడదు.
* తెలియని విషయాలను, తెలియని వ్యక్తుల గురించి మాట్లాడకూడదు.
* ఇతరులను అనవసరంగా నిందించకూడదు.
* చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా క్లుప్తంగా ప్రసంగించాలి. అపుడే సభాకంపం పోతుంది.

### 14. మంథర స్వభావం గురించి రాయండి.

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

**మంథర (యజమాని పట్ల విశ్వాసము గల దాసి):**

- రామాయణంలో మంథర పాత్రను వాల్మీకి ఎంతో చక్కగా చిత్రించారు.
- ఈమె కైకేయి పుట్టింటి నుండి వచ్చిన అరణపు దాసి.
- శ్రీరామ వనవాసానికి ప్రధానకారకురాలు.
- పచ్చని కాపురంలో చిచ్చుపెట్టే స్వభావం కలది.
- భరతుని ఆగ్రహానికి లోనైంది. ఒక దుష్టపాత్రగా రామాయణంలో నిలిచిపోయింది.
- యజమాని పట్ల ఏవిధంగా విశ్వాసము చూపించాలో మంథర పాత్ర స్వభావాన్ని బట్టి మనం గ్రహించవచ్చు.



https://www.schools360.in/

**15. " ఓయీ ! నీ చేతిలో చావడం కంటే ధర్మాత్ముడైన శ్రీరాముని చేతిలో చావడం నయం" అని మారీచుడు రావణునితో పలికిన మాటలను బట్టి మీరేమి గ్రహించారు.**

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. రావణుడు మారీచుని దగ్గరకు వచ్చి, సీతను అపహరించడానికి తనకు సాయం చేయమని కోరాడు. రాముడి జోలికి వెళ్ళడం మంచిది కాదని, మారీచుడు రావణునికి హితవు చెప్పి పంపాడు.కాని రావణుడు మళ్ళీ మారీచుడి దగ్గరకు వచ్చి, బంగారు లేడి రూపం ధరించి, సీతాపహరణానికి తనకు సాయం చేయమని కోరాడు. తాను చెప్పినట్లు చెయ్యకపోతే, మారీచుని చంపుతానని రావణుడు చెప్పాడు.రావణుడు చెప్పినట్లు చేసినా చెయ్యకపోయినా, మారీచుడికి మరణం తప్పని పరిస్థితి వచ్చింది.

* మారీచుడు రాక్షసుడైనా ధర్మం బాగా తెలిసిన వాడని గ్రహించాను.
* శ్రీరాముని బలపరాక్రమాలు బాగా తెలిసిన వాడని గ్రహించాను.
* రామునితో వైరం మంచిది గాదని గ్రహించాను.
* దుర్జనులతో సహవాసం చేయడం వల్ల అనర్థం తప్పదని గ్రహించాను.
* రావణుడు చెప్పినట్లుగా చేయకపోయినా, చేసినా మరణం తప్పదని గ్రహించాడని తెలుసుకున్నాను.
* దుర్జనుని చేతిలో మరణించడం కన్నా, సజ్జనుని చేతిలో మరణం మంచిదని తెలిసినవాడిగా గ్రహించాను.

**16. సంపాతి వృత్తాంతం గురించి వ్రాయండి.**

**<u>సూచన:</u> విషయ ప్రస్తావన, వివరణ – 1 మా. పాఠ ప్రస్తావన – ½ మా, అక్షర దోషాలు లేకుండా వ్రాసినందుకు – ½ మా.**

జ. సంపాతి ఒక పక్షిరాజు, రావణుని ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన జటాయువుకు అన్న. సముద్రం ఒడ్డున రెక్కలు లేకుండా పడి ఉన్నాడు. హనుమంతుడు మొదలైన వానరవీరులు సీతను ఎక్కడ వెతకాలో ఏం చెయ్యాలో చర్చించుకోవడం విన్నాడు. తన సోదరుడు మరణించాడని తెలుసుకొని ఎంతో విలపించాడు.తన దివ్యదృష్టితో లంకలో సీత ఉన్న పరిస్థితులను తెలుసుకొని వారికి వివరించాడు. లంకకు ఎలా వెళ్ళాడో తెలిపాడు. వారికి చేసిన ఈ ఉపకారానికి ప్రతిఫలంగా అతనికి రెక్కలు తిరిగి వచ్చాయి.

**ఆ) పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు** **$4 \times 5 = 20$**

**17. అ) ప్రజలు నష్టపోయినప్పుడు వారిని పాలకులు అధికారులు ఎలా ఆదుకోవాలి?**

**<u>సూచన</u> :** సమాధాన ప్రవేశము,విషయ ప్రస్తావన–1మార్కు ,విషయక్రమముగా విభజించి వివరణకు – 3మా వాక్య దోషములు,అక్షర దోషములు లేనిచో –1మార్కు,

జ. రాజ్యంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతారు. పంటలు సరిగా పండక తినడానికి ఆహారధాన్యాలు లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విధంగా ప్రజలు కరువుకాటకాలతో పంటలు నష్టపోయి, బతకలేక దేశం విడిచిపోతే పాలకుడు, అతని వద్ద ఉన్న అధికారులు పట్టించుకోవాలి.


https://www.schools360.in/

వాళ్ళని రప్పించి సాగుబడికి అవసరమైన వసతులు కల్పించి, వారు కోలుకునేటట్లు చేయాలి. వారు క్షేమంగా ఉండే పరిస్థితులు కల్పించాలి. అంతే తప్ప వాళ్ళు వదిలివెళ్ళిన పశువులను, ధాన్యాలను అమ్ముకొని, వాళ్ళ ఇంటి కలపను వంట చెరకుగా వాడుకోవచ్చని అధికారులు భావించరాదు. అలాంటి అధికారులు యుద్ధభూమిలో శవాలను పీక్కుతినే నక్కతో సమానం. అటువంటి అధికారులున్న పాలకుడు ఏడు ద్వీపాలకు అధిపతి అయినా అతని సంపదలు నిలువవు,

**ఆదుకోవాల్సిన తీరు :**

* పంటలు సరిగ్గా పండనప్పుడు, ఆహారధాన్యాలు లేనప్పుడు పాలకులు ప్రజలను అన్నిరకాలుగా ఆదుకోవాలి.
* అధికారులు కూడా ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకొని, ఆదుకోవాలి.
* అధికారులు రాజుకు తగిన నివేదికలను అందించాలి.
* సాగుబడికి అవసరమైన సదుపాయాలను కల్పించాలి.
* కష్టాలను పొందినవారు తిరిగి కోలుకొనే వరకు అధికారులు, పాలకులు సహకరించాలి.
* బాధల్లో ఉన్న ప్రజలను, శవాలను పీక్కుతినే నక్కలవలె ప్రజలను, అధికారులు హింసింపకూడదు.
* అధికారులు ధర్మంగా ప్రజలకు సేవచేయాలి.
* వ్యవసాయానికి అవసరమైన నీటి సదుపాయాలను పాలకులు కల్పించాలి.
* కష్టాల్లో ప్రజలు ఉన్న సమయంలో అధిక పన్నులను వేసి అధికారులు బాధించకూడదు.

**(లేదా)**

**ఆ) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశం రాయండి.**

**<u>సూచన</u> : సమాధాన ప్రవేశము,విషయ ప్రస్తావన-1మార్కు ,విషయక్రమముగా విభజించి వివరణకు - 3మా వాక్య దోషములు,అక్షర దోషములు లేనిచో -1మార్కు,**

- "ప్రకృతి సందేశం" గేయం ద్వారా మానవులకు ప్రకృతి ఇచ్చే సందేశాన్ని అందంగా వర్ణించారు.
- కొండల మధ్య సరస్సుల్లో వికసించే తామరలు తుమ్మెదలకు ఆనందాన్ని పంచుతున్నాయి.
- వసంతంలో మామిడి చెట్లు కోకిలలకు లేతచిగురులను అందిస్తూ ఒకరి నొకరు సహకరించుకోవాలనే సందేశాన్ని ఇస్తున్నాయి.
- ఆకాశంలో తిరిగే అందమైన మేఘాలు, పూలతో నిండిన తీగలు మానవులందరూ ఐకమత్యంతో ఉండాలనే ఉపదేశాన్నిస్తున్నాయి.
- రామచిలుకలు, లకుముకి పిట్టలు కొమ్మలపై గుసగుసలాడుతూ పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలనే సందేశాన్నిస్తున్నాయి.
- నాట్యం చేస్తున్న నెమళ్ళు, కొండలపై నుండి ప్రవహించే సెలయేటికి చిరుగాలులు మనుషుల మధ్య సమానత్వం ఉండాలనే సందేశాన్ని ఇస్తున్నాయి.
- చీమలు, తేనెటీగలు క్రమశిక్షణ ఎంత అవసరమో తెలియజేస్తున్నాయి.
- ప్రజలకు సహకరించడానికి, ప్రేమను పంచడానికి మతాలన్నీ పుట్టాయి.
  ప్రకృతిలోని ప్రతి సన్నివేశం నుండి మానవుడు ప్రేరణ పొందాలి.


https://www.schools360.in/

**18. అ) ఎల్లమ్మకు రచయిత్రికి గల అనుబంధం గురించి రాయండి.**

**<u>సూచన</u> : సమాధాన ప్రవేశము,విషయ ప్రస్తావన-1మార్కు, విషయక్రమముగా విభజించి వివరణకు - 3మా, వాక్య దోషములు,అక్షర దోషములు లేనిచో -1మార్కు,**

జ. **ఆప్యాయత:**

ఎల్లమ్మది, రచయిత్రిది విడదీయరాని ఆత్మీయబంధం. ఆమెను ఎప్పుడూ ఒక పండ్లమ్మే మనిషిలా రచయిత్రి చూడలేదు. ఇంట్లో మనిషిలా చూసింది. ఆత్మీయురాలిగా భావించింది. అందుకే ఆమె పదిరోజులు కనిపించకపోతే రచయిత్రి బెంగపెట్టుకుంది. ఎల్లమ్మ బాధ పడుతుంటే ఆప్యాయంగా రచయిత్రి ఓదార్చింది. కాఫీ ఇచ్చింది. ఎల్లమ్మ బాధలన్నీ రచయిత్రి విన్నది.

**నిండైన మనసు:**

ఎల్లమ్మతో తన ఇరుగు పొరుగు వారిని పోల్చుకొంది. వారు డబ్బులకు లోటు లేని వారైనా, ఎల్లమ్మ వ్యక్తిత్వం ముందు వారు అల్పులని గ్రహించింది. అందుచేత ఆమెకు ఎల్లమ్మపై గౌరవం, అభిమానం పెరిగాయి. ఎల్లమ్మకు కూడా రచయిత్రి అంటే చాలా ఇష్టం, గౌరవం. అందుకే తన బాధలు ఎప్పుడూ ఎవ్వరికీ ఏమీ చెప్పుకోని ఎల్లమ్మ తన బాధలన్నీ రచయిత్రికి చెప్పుకొని ఏడ్చింది.

**నిస్స్వార్థపరురాలు:**

అంతేకానీ ఏ సహాయం కోరలేదు. అది ఎల్లమ్మ గొప్పతనం. రచయిత్రి ఇంట్లో గిన్నెలు తోమి, బట్టలు ఉతికి, ఇల్లు శుభ్రం చేసినా డబ్బులేమీ అడగలేదు. ఆమె ఇస్తానన్నా వద్దంది. తీసుకోలేదు. ఎల్లమ్మ కోరుకొన్నది రచయిత్రి స్నేహాన్నీ, ప్రేమతో నిండిన ఆమె మాటల్ని మాత్రమే. అందుకే రచయిత్రీ, ఎల్లమ్మలది తల్లీబిడ్డల బంధంలా, అక్కాచెల్లెళ్ల అనుబంధంలా, అగ్నిసాక్షిలా ఏర్పడిన స్నేహబంధంలా అనిపిస్తుంది.

**(లేదా)**

**ఆ) జీవనిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లి పాత్రను వివరించండి.**

**<u>సూచన</u> : సమాధాన ప్రవేశము,విషయ ప్రస్తావన-1మార్కు ,విషయక్రమముగా విభజించి వివరణకు - 3మా వాక్య దోషములు,అక్షర దోషములు లేనిచో -1మార్కు,**

జ. **జీవనిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లియైన లలిత పాత్ర :**

భూదేవికున్న ఓర్పు అమ్మకుంటుంది. అంత ఓర్పు ఉంది కాబట్టే మరణయాతనను అనుభవిస్తూ బిడ్డకు జన్మనిస్తుంది. అమ్మ త్యాగం ఉంటేనే మనం. సృష్టిలో తల్లిని మించిన దైవం లేదు."అమ్మ, నడిచే దేవాలయం" అంటాడు ఓ సినీ కవి.

**జీవని పుట్టుక:**

జీవని తల్లి కడుపున పడిన దగ్గర నుండి లలిత భగవంతుణ్ణి ప్రార్థిస్తూనే ఉంది. ఆలస్యంగా గర్భం దాల్చడం వల్ల, మెదడు పెరగకుండానే జీవని లోకంలోకి వచ్చేసింది. ఇలాంటి పాపను మనం పెంచలేమన్న భర్త మాటలకు నొచ్చుకుంది. కానీ పాపను వదలలేదు.

**విశ్వనాథం విశ్లేషణ:**

కష్టపడి నేర్పితే నా పాప కూడా తన జీవితానికి అవసరమైన పనులు నేర్చుకుంటుంది. అలాంటి పనులను దీక్ష, పట్టుదలతో నేను నేర్పలేనా? అని మనసుకు ధైర్యం చెప్పుకుని పాపను పెంచింది. విశ్వనాథం గారి సూచనలు తీసుకొని జీవనిలో సత్తువలేని జీవకణాల్లో కొద్దికొద్దిగా ఊపిరి రగిల్చింది. "జీవని లాంటి పిల్లలకు ఈ ప్రపంచంలో కొదవలేదు. మీ లాంటి తల్లులే అరుదు" అని విశ్వనాథం లలితను గూర్చి అనడం ద్వారా లలితలోని కూతురు పట్ల ఉన్న ప్రేమను తెలుపుతుంది.

**లలిత ఆత్మవిశ్వాసం:**

జీవని పై స్కూల్ టీచర్ ఫిర్యాదును విని, వారితో మాట్లాడిన తీరు లలితలోని మాతృప్రేమకు అద్దం పడుతోంది. ఉపాధ్యాయుల సాయంతో తన బిడ్డలోని ఇబ్బందులను చక్కదిద్దింది. ఇలాంటి పిల్లలకు చేయూతనిస్తే వారు కూడా మామూలు మనిషిలా బతకగలరని జీవనిని చక్కగా తీర్చిదిద్ది, నిరూపించింది లలిత.

**జీవని సంజీవని:**

జీవనికి పిల్లలన్నా, పెయింటిగ్స్ అన్నా ఇష్టం. ఆమెకు ఇష్టమైన ఆ రంగంలో మణిభూషణ్ అనే టీచర్ చక్కని మార్గదర్శనం చేశారు. వయస్సురీత్యా ఆమె ఆలోచనలలో, పనులలో, మాట్లాడే విధానంలో పరిణితి పెరిగింది. జీవని వేసిన 'అమ్మ' అనే పెయింటింగ్‌కి సోవియట్ లాండ్ చిల్డ్రన్స్ పెయింటింగ్స్ అవార్డు వచ్చింది. "మీ బిడ్డ సాధించిన ఈ విజయం మీదే. మీకే ఈ శుభాకాంక్షలు" అన్న ఉపాధ్యాయుల మాటలు అక్షర సత్యం. జీవనికి జన్మనివ్వడమే కాదు, అందమైన జీవితానికి బాటలు వేసింది లలిత అని చెప్పవచ్చు.

**19. అ) వాలి సుగ్రీవుల విరోధానికి గల కారణాలను వివరించండి..**

జ. **వాలి – మాయావి:**

వాలి, సుగ్రీవులు అన్నదమ్ములు. వాలి మహాబలశాలి. తండ్రి తరువాత 'కిష్కింధ'కు వాలి రాజు అయ్యాడు. మాయావి అనే రాక్షసుడికీ, వాలికీ విరోధం ఉంది. మాయావి వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి, సుగ్రీవులు మాయావి వెంటబడ్డారు. మాయావి గుహలో ప్రవేశించాడు. వాలి సుగ్రీవుడిని బిలద్వారం దగ్గర ఉండమనిచెప్పి, తాను బిలంలోకి వెళ్ళి మాయావితో సంవత్సర కాలం పోరాడాడు.

**వాలి అహంకారం:**

ఆ గుహ లోనుండి రక్తం బయటకు వచ్చింది. గుహ లోపల రాక్షసుడివి, వాలివి అరుపులు వినబడ్డాయి. సుగ్రీవుడు వాలి చనిపోయాడని భావించి, రాక్షసుడు బయటకు రాకుండా గుహద్వారం మూసివేసి, కిష్కింధకు వచ్చాడు. మంత్రులు సుగ్రీవుణ్ణి కిష్కింధకు రాజును చేశారు. తర్వాత వాలి వచ్చి, సుగ్రీవుడు రాజుగా ఉన్నందున కోపించి, సుగ్రీవుడిని రాజ్యభ్రష్టుణ్ణి చేసి, సుగ్రీవుని భార్య రుమను తాను అపహరించాడు. సుగ్రీవుడు ప్రాణభీతితో పారిపోయి భూమండలం


https://www.schools360.in/

అంతా తిరిగి, ఋష్యమూక పర్వతం చేరుకున్నాడు. మతంగముని శాపం వల్ల వాలి ఆ పర్వతానికి రాలేదు. వాలి ఋష్యమూకంపై కాలుపెడితే మరణిస్తాడని మతంగ మహర్షి శపించాడు.

**రామ సుగ్రీవుల మైత్రి:**

రామలక్ష్మణులు సీతాదేవిని వెదకుతూ, ఋష్యమూక పర్వత సమీపానికి వచ్చారు. ధనుర్బాణాలు ధరించిన రామలక్ష్మణులను చూసి, వారు వాలి పంపితే తన్ను చంపడానికి వచ్చారని సుగ్రీవుడు అనుకున్నాడు. హనుమంతుడు సుగ్రీవుని మంత్రి, హనుమ రామలక్ష్మణులను కలిసి, సుగ్రీవుని వృత్తాంతాన్ని వారికి చెప్పాడు. లక్ష్మణుడు సీతాపహరణం గురించి హనుమకు చెప్పాడు. హనుమ, రామలక్ష్మణులకూ, సుగ్రీవునికీ మైత్రిని చేకూర్చాడు. వాలిని చంపుతానని రాముడు మాట ఇచ్చాడు. వానరులను పంపి, సీతను వెదికిస్తానని సుగ్రీవుడు మాట ఇచ్చాడు.

**వాలి వధ:**

రాముని మాటపై సుగ్రీవుడు వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి సుగ్రీవులు ఇద్దరూ ఒకే పోలిక. అందువల్ల రాముడు సుగ్రీవుని మెడలో "నాగకేసరపూలత"ను వేయించాడు. ఓడిపోయిన సుగ్రీవుడు తిరిగి వాలిని యుద్ధానికి పిలిచాడు. రాముడు విషసర్పం వంటి బాణాన్ని వాలిపై వేశాడు. వాలి తన మెడలోని సువర్ణమాలను సుగ్రీవుడికి ఇచ్చాడు. తార, అంగదుల బాధ్యతను సుగ్రీవునికి అప్పచెప్పి వాలి మరణించాడు.

(లేదా)

**రామాయణ ప్రాశస్త్యాన్ని వివరించండి.**

జ. **మణిదర్పణం రామాయణం:**

మానవ జీవన మూల్యాలకు మణిదర్పణం రామాయణం. ఈ భూమండలంలో పర్వతాలు నదులు ఉన్నంత కాలం రామాయణం ఉంటుందని బ్రహ్మ చెప్పారు. ఈ విధంగా శాశ్వతత్వాన్ని సంపాదించుకున్న రామాయణాన్ని వాల్మీకి రచించాడు.

**రామాయణం అంటే:**

రామాయణం అంటే రాముని మార్గం. శ్రీరాముడు సత్యవాక్య పరిపాలకుడై, ధర్మమార్గంలో ప్రజారంజకంగా నడిచాడు. శ్రీరాముడు నడిచిన నడత ధర్మబద్ధం. మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం. మానవ హృదయాల నుండి ఎన్నటికీ చెరగని కథ రామాయణం. అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురువుపై భక్తి–శిష్యులపై ప్రేమ, స్నేహఫలం, ధర్మబలం వంటి జీవితంలోని సంబంధాలను రామాయణం పట్టి చూపిస్తుంది. వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం, జీవకారుణ్య భావన, ప్రకృతిలాలన వంటి జీవిత పార్శ్వాలకు రామాయణం మణిదర్పణం.

**'న భూతో న భవిష్యతి':**

రామాయణం ఆచరణ ప్రధానమైనది. సీతారాముల వంటి ఆదర్శ దంపతుల చరిత్ర ఇది. 'రామోవిగ్రహవాన్ ధర్మః' 'సత్యధర్మ పరాక్రమః' అనే గొప్పమాట మారీచుని నోటి నుండి మహర్షి


https://www.schools360.in/

పలికించాడు. రామాయణం వంటి కావ్యం 'న భూతో న భవిష్యతి'. మనిషి ఉన్నంత కాలం రామాయణం ఉంటుంది. ఈవిధంగా రామాయణం యొక్క విశిష్టతను తెలుసుకోవచ్చు.

**20. అ) మీ ఊరిలో జరిగే నాటకప్రదర్శనకు ప్రేక్షకులకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని తయారుచేయండి?**

<u>**సూచన**</u> : ప్రవేశము, తేదీ, స్థానము, **-1**మార్కు, సంబోధన వాచకం, ప్రస్తావన **-1**మార్కు
విషయం **-2** మార్కులు, ముగింపు, సంబద్ధ వాచకం, చిరునామా, **-1**మార్కు

జ.




**(లేదా)**



https://www.schools360.in/

**ఆ) మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ, అభినందన పత్రం రాయండి.**

జ. **ఉద్దేశ్యము, శీర్షిక -1మార్కు, విషయవివరణ -2 మార్కులు**
**ముగింపు -1 మార్కు, రూపకల్పన -1మార్కు**



**భారత స్వాతంత్ర్య సమరయోధుడు**
**శ్రీ భగత్ సింగ్ కు అభినందన పత్రము:**
**వందేమాతరం**
**ప్రియమైన భగత్ సింగ్ జీ,**



భారతదేశ స్వాతంత్ర్యపోరాటానికి మీరు చేసిన విశేషమైన కృషికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ అచంచలమైన అభిమానానికి గుర్తుగా, మీ పట్ల మాకు ఉన్న గౌరవాన్ని తెలియజేసేందుకు ఈ అభినందన పత్రమును రాస్తున్నాను. మీ అంకితభావం, ధైర్యం మరియు త్యాగం మన దేశ చరిత్రలో చెరగని ముద్రవేసింది.

ఇంత చిన్నవయస్సులో మీ ఉరిశిక్ష దేశం మొత్తానికి స్ఫూర్తినిస్తుంది. మీరు స్వాతంత్ర్యం కోసం మీ వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయడానికి ఇష్టపడటం భారతీయుల హృదయాలపై గొప్ప ప్రభావాన్ని మిగిల్చింది.

మీ శక్తివంతమైన మాటలు మరియు రచనలు తరతరాలకు మార్గదర్శకంగా పనిచేస్తాయి. ఐక్యత, సమానత్వం మరియు త్యాగం యొక్క ప్రాముఖ్యతను మాకు గుర్తుచేస్తున్నాయి.ప్రతి పౌరుడు అత్యంత గౌరవంగా మరియు గర్వంగా జీవించగలిగే స్వేచ్ఛా మరియు స్వతంత్ర భారతదేశం కోసం మీ ప్రేరణ మాలో ప్రతిధ్వనిస్తూనే ఉంది.

మన దేశం స్వాతంత్ర వేడుకలను జరుపుకుంటున్నప్పుడు, మీలాంటి వ్యక్తులు చేసిన త్యాగాలను మేము ఎన్నటికీ మరచిపోము. మీ ధైర్యసాహసాలు మరియు దృఢ సంకల్పం భావితరాలకు ఆదర్శం. భారతదేశానికి గర్వకారణం.

కృతజ్ఞతగల భారతపౌరుల తరపున, స్వాతంత్ర్యం కోసం మీరు చూపిన తెగువకు నా కృతజ్ఞతలు. మీ వారసత్వం భారతీయ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. మీ స్ఫూర్తి యువతకు ఆయువుపట్టు అవుతుంది. మీరు చేసిన కృషికి ఈ దేశ పౌరుడుగా మీరు జన్మించినందుకు మేమెంతో ధన్యులముగా భావిస్తూ హృదయపూర్వక ధన్యవాదములు.

**జైహింద్**
**అత్యంత వినమ్ర పూర్వకంగా ప్రశంసిస్తూ,**
**ఒక దేశ భక్తుడు.**

∴ **ALL THE BEST** ∴


https://www.schools360.in/